కాంగ్రెస్‌ను గెలిపించండి: మంత్రి కొండా సురేఖ

మాట్లాడుతున్న మంత్రి కొండ సురేఖ

సిద్దిపేట, ఏప్రిల్ 26: కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు హామీలను ప్రభుత్వం అమలుచేస్తుందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రోడ్‌షో నిర్వహించారు. అనంతరం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 5 హామీలు నెరవేర్చిందన్నారు. దేవుడి పేరుతో రాజకీయం చేసే బీజేపీకి ఓటు వేయవద్దన్నారు. మెదక్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికసాయం

మర్కూక్, ఏప్రిల్ 26: మండలంలోని పాములపర్తికి చెందిన ఎరుకలి భాగ్యమ్మ కూతురు కవిత వివాహానికి శుక్రవారం ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, మల్లేశం, శేఖర్ పాల్గొన్నారు.

ఒకేషనల్‌లో జిల్లా టాపర్‌గా అర్చన

అర్చనకు మిఠాయిలు తినిపిస్తున్న తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు

రామాయంపేట, ఏప్రిల్ 26: నిజాంపేటకు చెందిన విద్యార్థిని అర్చన ప్రభుత్వ కళాశాలలో ఒకేషనల్ కోర్సులో 938/1000 మార్కులు సాధించింది. జిల్లా టాపర్‌గా నిలిచిన అర్చనను తోటి విద్యార్థినులు, తల్లిదండ్రులు మిఠాయిలు తినిపించి, అభినందించారు.

సత్యసాయిబాబా ఆరాధనోత్సవాలు

పండ్లు పంపిణీ చేస్తున్న భక్తులు

రామాయంపేట, ఏప్రిల్ 26: రామాయంపేటలోని బస్టాండులో సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆరాధనోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పైడి బాలకిషన్, ఎనిశెట్టి గౌరీశంకర్, భానుశేఖర్, పైడి భూలక్ష్మి, బల్ల రాజయ్య, రాజు, నంగునూరి యాదగిరి ఉన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

గుర్తు తెలియని మహిళ మృతదేహం

మెదక్‌రూరల్, ఏప్రిల్ 26: మండలంలోని కొంటూరు చెరువులో 25 నుంచి 30 ఏళ్ల మధ్యనున్న మహిళ మృతదేహం లభించినట్లు మెదక్‌రూరల్ సీఐ కేశవులు శుక్రవారం తెలిపారు. మహిళ ఎరుపు రంగు జాకెట్, పింక్ కలర్ చీర, కాళ్లకు పట్టగొలుసులు, ముక్కుపుడుక, పుస్తెలతాడు ఉంది. మహిళ రెండు రోజుల క్రితం కొంటూరు చెరువులో పడి ఉంటుందని భావిస్తున్నట్లు పోలీసులు మృతదేహాన్ని మెదక్ దవాఖానలో ఉంచినట్లు సీఐ తెలిపారు.

కుళ్లిపోయిన మృతదేహం..

కుళ్లిపోయిన మృతదేహం

మనోహరాబాద్, ఏప్రిల్ 26: మండలంలోని కాళ్లకల్ శివారులో గల ప్రసాద్ హోమ్స్‌లో గుర్తు తెలియని, కుళ్లిపోయిన యువకుడి(35) మృతదేహం లభించినట్లు ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మృతుడి ఒంటిపై ఎరుపు రంగు టీ షర్టు, బ్లాక్ పాయింట్ ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి

- పార్లమెంట్ పరిధిలో 54 మంది దాఖలు
- అందులోంచి 53మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం
- ఫిర్యాదులు, సలహాల కోసం పరిశీలకులను సంప్రదించాలి
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్‌రాజ్

మెదక్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): మెదక్ ఎంపీ స్థానానికి 54 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అందులో 53 మంది నామినేషన్లు సరిగా ఉన్నాయి. ఒక నామినేషన్ తిరస్కరించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు, ఆయా పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 25 వరకు కొనసాగిన ప్రక్రియలో భాగంగా మొత్తం 54 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. ఇండింపెండెంట్ అభ్యర్థి కళ్లు నర్సింహులు గౌడ్ ఎన్నికల నియమావళి ప్రకారం కొత్త ఓటర్ల లిస్టు, ఫారం నంబర్, సీరియల్ నంబర్, ప్రపోజల్ సరైన పత్రాలు సమర్పించలేదని, అందుకే నామినేషన్ తిరస్కరించామన్నారు. ఉప సంహరణ ఫామ్‌లను 29వ తేదీలోగా అందజేయాలని సూచించారు.

ఫిర్యాదులుంటే ఎన్నికల పరిశీలకులను సంప్రదించాలి

రాహుల్‌రాజ్ కలెక్టర్

మెదక్ అర్బన్, ఏప్రిల్ 26: మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు అభ్యర్థులు పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట్, సంగారెడ్డి, గజ్వేల్, దుబ్బాక, పటాన్‌చెర్వు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సూచనలు, సలహాలు కోసం ఎన్నికల సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్త్‌కోటి 9652875704 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ నంబర్ 9871794793కు ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, శాంతి భద్రతల సమస్యలు, సంబంధించి పోలీస్ పరిశీలకుడు రామేశ్వర్ సింగ్ నంబర్ 9414285888కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పరిశీలకులు జిల్లాలోనే ఉండి ఎన్నికల అన్ని అంశాలను పరిశీలిస్తారని తెలిపారు. ఫిర్యాదులుంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు.

బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేసుకోవాలి

నామినేషన్ వేసిన అభ్యర్థులు బ్యాంకు ఖాతా ఓపెన్ చేసి ఖర్చు చేయాలన్నారు. సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించినప్పుడు ముందుస్తు అనుమతి తీసుకోవాలన్నారు. నర్సాపూర్ ఆర్డీవో, కలెక్టరేట్‌లో పోస్టల్ ఓటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రఘునందన్ రావు (బీజేపీ), నీలం మధు(కాంగ్రెస్), వెంకట్రామిరెడ్డి (బీఆర్ఎస్)లపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్త్‌కోటి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని చెక్ పోస్టుల్లో తనిఖీలు, అభ్యర్థుల ఖర్చుల నమోదు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నామినేషన్ వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానానికి బీవీఆర్ఐటీ కేంద్ర బిందువు



డాక్టరేట్లు పొందిన వారిని సత్కరిస్తున్న విష్ణు సాయిటీ సభ్యులు

నర్సాపూర్, ఏప్రిల్ 26: సాంకేతిక పరిజ్ఞానానికి కేంద్ర బిందువుగా బీవీఆర్ఐటీ కళాశాల నిలుస్తున్నదని విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్ర రాజగోపాల్ అన్నారు. గురువారం రాత్రి బీవీఆర్ఐటీ 27వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.విష్ణురాజు విద్యార్థులకు, అధ్యాపకులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో అన్ని సౌకర్యాలు అందించడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేయడానికి ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. డైరెక్టర్ ఆవిష్కరణ్, సహ వ్యవస్థాపకురాలు మిదుల మాట్లాడుతూ బీవీఆర్ ఐటీ క్యాంపస్‌లో సెంటర్ ఫర్ ఆటోమెటీవ్ ఎలక్ట్రానిక్స్ ప్రారంభించామన్నారు. విద్యార్థులు భారీగా కలలు కంటూ విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టరేట్లు పొందిన విద్యార్థులను సత్కరించారు. సాహిత్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు, అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్‌వీఈఎస్ కార్యదర్శి ఆదిత్య విస్సం, డైరెక్టర్ డా.కె.లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబే, మేనేజర్ బాపిరాజు, అశోక్ రెడ్డి, యాదారెడ్డి, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 26: కాంగ్రెస్ పార్టీలో మెదక్‌తోపాటు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఆర్ఎంపీలు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో శుక్రవారం చేరారు. ద్వారక గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కౌన్సిలర్లు లింగం, లక్ష్మీనారాయణగౌడ్, శేఖర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మధుసూదన్‌రావు, నాయకులు దుర్గప్రసాద్, ప్రవీణ్‌గౌడ్, బొడ్డుల కృష్ణ, శ్రీధర్‌యాదవ్, గంగాధర్ పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, ఏప్రిల్ 26: మండలంలోని బీఆర్ఎస్ తిప్పనగుల్ల గ్రామ మాజీ అధ్యక్షుడు సూర రాములు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం రాములుకు కాంగ్రెస్ కండువా కప్పి సన్మానించి పార్టీలోకి ఆహ్వానించారు.

ఘనంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు

నందగోకుల్‌లో జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, ముదిరాజ్ సభ్యులు

నిజాంపేట, ఏప్రిల్ 26: మండలంలోని నందగోకుల్‌లో పెద్దమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలను ముదిరాజ్ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయంలో జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, తిరుపతి, మహంకాళి, సంజీవ్ ఉన్నారు.

పెండ్లి కుమార్తెకు పుస్తెమట్టెలు అందజేత

రామాయంపేట, ఏప్రిల్ 26: మండలంలోని కోనాపూర్‌కు చెందిన బైండ్ల మైసవ్వ సిద్ధరాములు కూమార్తె పెండ్లికి డాక్టర్ మోహన్‌నాయక్ పుస్తెమట్టెలు అందజేశారు. కార్యక్రమంలో కరికె విద్యాసాగర్, మామిడి సిద్ధరాములు, బైండ్ల నందు, స్వామి ఉన్నారు.

నిరుపేద కుటుంబాలకు పుస్తెమట్టెలు అందజేస్తున్న డాక్టర్ మోహన్‌నాయక్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఈవో రాజశేఖర్

తూకంలో రైతులను మోసం చేయవద్దు

మెదక్‌రూరల్, ఏప్రిల్ 26: మెదక్ మండలంలోని మంబోజిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో రాజశేఖర్ శుక్రవారం పరిశీలించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు వసతులు కల్పించాలన్నారు. రైతులు వడ్లు ఎండబోసి, తాలు లేకుండా 17శాతం తేమకు మించకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులకు నష్టం కలుగకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొంటున్నదన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రైతులకు ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. తూకంలో రైతులను మోసం చేయవద్దని సూచించారు. ఈ ఆయనతో మహేష్, రైతులు, నాయకులు తదితరులు ఉన్నారు.

చేగుంట మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్

తాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి: ఎంపీపీ మాసుల శ్రీనివాస్

చేగుంట, ఏప్రిల్ 26: తాగు నీటి సమస్య రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం చేగుంటలోని ఎంపీపీ కార్యాలయంలో మండల సర్వసమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ గ్రామాల్లోని సమస్యలను పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి అభివృద్ధి ఉండదని, వేసవి ఉన్నందున తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొని, రైస్‌మిల్లులకు తరలింపుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి అభివృద్ధి తీర్మానాలు చేయలేదు. కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, విజయ్‌తోపాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్, తదితరులు

- గ్రామాల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేద్దాం
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్

తూప్రాన్, ఏప్రిల్ 26: మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానాలు చేసి, భారీ మెజార్టీని ఇద్దామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ కార్యదర్శి యాదగిరి అన్నారు. తూప్రాన్ మండలం కొనాయిపల్లి పీబీలో ఆయన ముదిరాజ్ సంఘం నేతలతో మాట్లాడారు. ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లో చేపలు పట్టే హక్కులు కల్పించడంతోపాటు ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోకాపేటలో విలువైన 5 ఎకరాల భూమి, రూ.5 కోట్లు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా వినియోగించుకుని, అనంతరం పట్టించుకోలేదన్నారు. అట్టడుగున ఉన్న ముదిరాజ్‌ల అభ్యున్నతికి కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో 6 లక్షల మత్స్య కార్మిక సభ్యత్వాలు ఇవ్వగా, సబ్సిడీపై టూ విల్లర్, ఫోర్ విల్లర్ అందించారన్నారు. కులాల పేరిట చిచ్చుపెట్టే బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కొనాయిపల్లి పీబీ మాజీ సర్పంచ్ పాండు ముదిరాజ్, ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్రవిఠల్, యూత్ అధ్యక్షుడు నాగరాజు, ముదిరాజ్ సంఘం నాయకులు రాజు, శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో నిత్యావసరాలు మాయం

హుస్నాబాద్‌రూరల్, ఏప్రిల్ 26: మండలంలోని జిల్లెలగడ్డలోని తెలంగాణ గురుకుల విద్యాలయం లో నిత్యావసర వస్తువులు మాయమవుతున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించా రు. వంట మనుషులుగా పనిచేస్తున్న ఇద్దరు మహిళలు హాస్టల్‌లోని 30 క్వింటాళ్ల బియ్యం, పప్పులు, చింతపండు, ఇతర నిత్యావసర సరుకులను వారింటికి తీసుకెళ్తున్నారని వారు తెలిపారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.

మహిళ లపై అఘాయిత్యాలకు పాల్పడితే చర్యలు

లక్ష్మాపూర్‌లో ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న మెదక్ సఖి కేంద్రం నిర్వాహకురాలు కళావతి

రామాయంపేట, ఏప్రిల్ 26: మహిళలపై అత్యాచారాలు, గృహ హింస, దాడులు జరుగుతున్నాయని, వాటిని మహిళా శక్తి ఎదుర్కోవాలని న్నారు. సఖీ కేంద్ర నిర్వాహకురాలు ఎం.కళావతి, పారా మెడికల్ కె.మంజుల అన్నారు. శుక్రవారం మండలంలోని పర్వతాపూర్, కాట్రియాల గ్రామ శివారులోని ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకెళ్లి మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామాల కార్యదర్శులు లక్ష్మి, ధనలక్ష్మి ఉన్నారు.

29న జిల్లాకేంద్రంలో రసాయనశాస్త్ర వర్క్‌షాప్

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 26: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న రసాయనశాస్త్ర విభాగంలో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఆ విభాగాధిపతి డాక్టర్ రమణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో రసాయన శాస్త్ర విభాగానికి సంబంధిత బ్రోచర్‌ను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన శాస్త్రం అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, తదితర అంశాలను వర్క్‌షాప్‌లో వివరించనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సింహా రెడ్డి, అధ్యాపకులు సుధాకర్, దినకర్, తిరుమల్‌రెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటరుకు ఇన్ఫర్మేషన్ స్లిప్ అందజేయాలి

ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ అందజేస్తున్న బీఎల్‌వో

మెదక్‌రూరల్, ఏప్రిల్ 26: ప్రతి ఓటరుకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్) పంపిణీ చేయాలని బీఎల్‌వోలకు తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మెదక్ మండలంలోని రాయిన్‌పల్లి, పేరురూ ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు ఇంటింటికీ స్లిప్‌లు పంపిణీ చేస్తున్నారు. ప్రతి ఓటరుకు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కిశోర్, రవి, రాజు, అంగన్‌వాడీలు, బీఎల్‌వోలు ఉన్నారు.

మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌కు ఆహ్వానం

ఎమ్మెల్యే రోహిత్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దంతెపల్లి వాసులు

రామాయంపేట, ఏప్రిల్ 26: మండలంలోని దంతెపల్లిలో ఈ నెల 30న నిర్వహించనున్న ఎల్లమ్మ, మాతమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలకు రావాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుకు ఆహ్వాన పత్రికను శుక్రవారం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI, దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. వివరాలకు సంప్ర: 8143366630, 9989554915.

NT-328130

CHANGE OF NAME

★Yousuf Pasha (Old Name) R/o. H.No. 20-105/14/D/5, Khadarpura, Siddipet Town & (Urban) MDL, Siddipet Dist, Telangana. I Changed my former Name/ Surname to MOHAMMAD YOUSUF PASHA (New Name) for future purpose

NT-SDP

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657